## అగ్రరాజ్యాల ఖజానాల కంటే

# మన ఇళ్లలోనే ఎక్కువ బంగారం!

పది దేశాల నిల్వలు ఒకవైపు.. భారత మహిళల నగలు ఒకవైపు.

ప్రపంచ రికార్డులను తిరగరాస్తున్న పసిడి మక్కువ... భారతీయ గృహిణుల వద్ద 25 వేల టన్నుల పసిడి!

**మహా ప్రత్యేకం:** భారతదేశంలో బంగారం అంటే కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, అది ఒక సెంటిమెంట్, ఒక సామాజిక భద్రత, అంతకు మించి ఒక సంప్రదాయం. ప్రపంచవ్యాప్తంగా అగ్రరాజ్యాలు తమ ఆర్థిక స్థిరత్వం కోసం సెంట్రల్ బ్యాంకుల్లో టన్నుల కొద్దీ బంగారాన్ని నిల్వ చేసుకుంటాయి. అయితే, విస్మయకరమైన విషయం ఏమిటంటే, ప్రపంచంలోని అగ్రగామి 10 దేశాల అధికారిక బంగారు నిల్వలను కలిపినా, భారతీయ మహిళల వద్ద ఉన్న పసిడి నిల్వలతో సరితూగలేకపోతున్నాయి. తాజా గణాంకాల ప్రకారం, భారతీయ మహిళల వద్ద సుమారు *25,488 టన్నుల* బంగారం ఉన్నట్లు అంచనా. ఈ సంఖ్య వినడానికి సామాన్యంగా అనిపించినా, ప్రపంచ ఆర్థిక పటంలో ఇది ఒక పెను సంచలనం. అమెరికా, జర్మనీ, ఇటలీ వంటి దిగ్గజ దేశాల ఖజానాల్లో ఉన్న పసిడి కంటే మన దేశంలోని ఇళ్లలో ఉన్న బంగారమే ఎన్నో రెట్లు ఎక్కువగా ఉండటం విశేషం.ఈ గణాంకాలను లోతుగా విశ్లేషిస్తే, ప్రపంచంలోనే అత్యధిక బంగారు నిల్వలు కలిగిన అమెరికా వద్ద కేవలం 8,133 టన్నులు మాత్రమే ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో ఉన్న జర్మనీ (3,351 టన్నులు), ఇటలీ (2,451 టన్నులు), ఫ్రాన్స్ (2,437 టన్నులు), రష్యా (2,332 టన్నులు), చైనా (2,279 టన్నులు), స్విట్జర్లాండ్ (1,039 టన్నులు), జపాన్ (845 టన్నులు), నెదర్లాండ్స్ (612 టన్నులు), మరియు పోలాండ్ (448 టన్నులు) వంటి దేశాలన్నింటి నిల్వలను కలిపినా, అవి భారతీయ మహిళల వద్ద ఉన్న పసిడి సామ్రాజ్యంలో సగం కూడా ఉండవు. అంటే, ప్రపంచంలోని పది అగ్ర రాజ్యాల ఆర్థిక రక్షణ కవచం కంటే భారతీయ గృహిణుల 'శ్రీధనం' ఎంతో పటిష్టమైనదని అర్థమవుతోంది. దశాబ్దాలుగా మన దేశంలో బంగారంపై ఉన్న నమ్మకం, పెట్టుబడి కంటే ఎక్కువగా ఒక కుటుంబ గౌరవంగా, ఆపత్కాల నిధిగా పరిగణించబడటమే దీనికి ప్రధాన కారణం. భారతీయ మహిళలకు బంగారం కేవలం అలంకారప్రాయమే కాదు, అది వారి ఆర్థిక స్వతంత్రతకు ప్రతీక. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు, కష్టార్జితాన్ని పసిడి రూపంలో దాచుకోవడం భారతీయులకు వెన్నతో పెట్టిన విద్య. ఎన్ని ఆర్థిక సంక్షోభాలు వచ్చినా, స్టాక్ మార్కెట్లు కుప్పకూలినా, తమ వద్ద ఉన్న పసిడి తమను కాపాడుతుందనే నమ్మకం భారతీయ కుటుంబాల్లో ప్రగాఢంగా ఉంటుంది. ఈ 'వ్యక్తిగత ఖజానాలే' భారత ఆర్థిక వ్యవస్థకు ఒక అదృశ్య వెన్నుముకగా నిలుస్తున్నాయి. ప్రపంచ దేశాలు తమ కరెన్సీ విలువను కాపాడుకోవడానికి బంగారాన్ని నిల్వ చేస్తే, భారతీయ మహిళలు తమ కుటుంబాల భవిష్యత్తు కోసం, బిడ్డల పెళ్లిళ్ల కోసం, అత్యవసర అవసరాల కోసం ఈ పసిడిని ఒక భరోసాగా భావిస్తారు. ప్రకారం, దేశంలో ఉన్న ఈ భారీ పసిడి నిల్వలు ఒకవైపు గర్వకారణంగా ఉన్నప్పటికీ, ఇవి ఎక్కువగా ఆభరణాల రూపంలో 'డెడ్ ఇన్వెస్ట్‌మెంట్'గా ఉండిపోవడం గమనార్హం. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గోల్డ్ మానిటైజేషన్ వంటి పథకాల ద్వారా ఈ బంగారాన్ని ఆర్థిక వ్యవస్థలోకి మళ్లిస్తే, దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఏది ఏమైనా, ప్రపంచ వేదికపై అగ్రరాజ్యాల సరసన భారత్ నిలబడటమే కాకుండా, తన గృహిణుల పసిడి నిల్వలతో అమెరికా, చైనా వంటి దేశాలనే వెనక్కి నెట్టడం గర్వించదగ్గ విషయం. అక్షరాలా పసిడి దేశంగా భారత్ తన పురాతన వైభవాన్ని చాటుకుంటోంది.

# ప్రజా ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాల అమలు

- మండలంలో 2500నూతన రేషన్ కార్డులు మంజూరు
- ఒకే రోజు 452 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- 400 మంది కి రెండేళ్ల కాలంలో వారసత్వ పట్టాల పంపిణీ
- ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో మండల వ్యాప్తంగా 675 మందికి లబ్ధి
- నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు
- నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్ మహా :** ప్రజా ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలులో ఇప్పటికే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, చేపట్టామని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో తానే నియోజకవర్గ శాసన సభ్యులుగా ఉన్నానని నాడు వేల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించామని గుర్తు చేశారు. గత పది ఏళ్లలో పేదవాడికి కనీసం ఒక ఇల్లు నిర్మించని దద్దమ్మ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. నేడు మొదటి విడతలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు చేయించామని, మండల వ్యాప్తంగా 675 ఇల్లు మంజూరు చేయించామని అన్నారు, ఇప్పటికే 90 శాతం ఇల్లు పూర్తి అయ్యాయని ఆయన పేర్కొన్నారు. గత పదిలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయని చేతకాని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు.తమ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కేవలం బూర్గం పహాడ్ మండలంలోని 2500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని సుమారు 15 వేల మంది కి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందుతున్నాయని పేర్కొన్నారు.భూభారతి లో భాగంగా ఇప్పటికే పట్టా యజమాని చనిపోతే వారసత్వం కింద 400 మంది కి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించామని అన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇప్పటివరకు 452 మంది కి పంపిణీ చేశామని అన్నారు. అనంతరం 52మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు తలపురెడ్డి నాగేశ్వరి, నీరుడు రమణల ఇళ్లను ప్రారంభించారు. పూర్తిస్థాయిలో 5 లక్షల రూపాయలు బిల్లులు పడ్డాయని అడిగి తెలుసుకున్నారు. తమకు ఇల్లు మంజూరు చేసి నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపిడిఓ జమలారెడ్డి, స్థానిక పంచాయతీ సర్పంచ్ మంద నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,పశువైద్య అధికారి ఠాగూర్, మండల విద్యాశాఖ అధికారి ఎదు సింహారాజు, మండల హౌసింగ్ శాఖ అధికారి ఉదయ్ కిరణ్,సిడిపిఓ రేవతి, సర్పంచ్ లు బాదం వెంకటేశ్వర రెడ్డి,బాబోయ్ పద్మ,గుండి బాబురావు,శర్ప నాగమణి ,మంగమ్మ, కిషోర్, సరోజ ,స్థానిక ఉప సర్పంచ్ గుండె వెంకన్న, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఇంగువ రమేష్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి,కాటం వెంకట్రామిరెడ్డి,పూలపల్లి సుధాకర్ రెడ్డి, చల్లా వెంకటనారాయణ, మండల యూత్ ప్రెసిడెంట్ నిమ్మల హరీష్ యాదవ్,పోతు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము,కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి,తిరుపతి చంటి, బెల్లం కొండ రామారావు, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్‌రావు, రహీం ఖాన్, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి,చెంచలపు శ్రీనివాస్ రావు,చిప్పా రాజు, చిత్ర నాని, ఆర్పీ, రాజు, దాసరి సాంబ,బోనం నాగిరెడ్డి ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ప్రారంభం

### పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్ మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కాలేజ్‌లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థినుల కోసం మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు అత్యంత అవసరమని తెలిపారు. ఇలాంటి కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు బాలికల ఆరోగ్యం, హైజీన్‌తో పాటు వారి విద్యాభ్యాసాన్ని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.అనంతరం కాలేజ్ యాజమాన్యం పలు సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసింది. వాటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇదే సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని, పూలే గారి సమాజ సేవ, విద్యా విస్తరణలో చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, వార్డెన్, ఎంపీడీవో, ఎంఆర్వో తదితర అధికారులు, మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణుక చౌదరి పర్యటన విజయవంతం చేయాలి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి




**మణుగూరు, మహా :** మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఈ నెల 13న భద్రాచలం, మణుగూరు పర్యటనకు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి కోరారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి రేణుక చౌదరి పర్యటన ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన ఐదు గ్రామ పంచాయితీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజా సమస్యలపై తన స్వరాన్ని వినిపించేందుకు ఆమె పర్యటన చేపడుతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముద్దుబిడ్డగా గుర్తింపు పొందిన రేణుక చౌదరి రానున్న సందర్భంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నదని గోపి అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పర్యటనను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పూలే ఆశయాలు నేటి సమాజానికి దారి చూపాలి

### సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్ మహా :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా బూర్గంపాడు మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సమ సమాజ నిర్మాణం కోసం పూలే చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజాన్ని మానవతా విలువల పునాదులపై నిర్మించేందుకు ఎన్నో మహనీయులు కృషి చేసినప్పటికీ, పూలే వంటి మహానుభావుల ఆలోచనలు పాఠశాల స్థాయిలో సరైన స్థానం పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, సనాతన ధర్మం పేరుతో కొందరు బ్రాహ్మణ ధర్మాన్నే ప్రతిపాదిస్తున్నారని, కానీ భారతదేశంలో ప్రాచీన కాలం నుంచే సమానత్వం, హేతువాదం వంటి భావజాలాలను ప్రచారం చేసిన అజిత కేశ కంబళుడు, చార్వాకులు, లోకాయత్తులు, జైనులు, బుద్ధుడు వంటి మహనీయుల సిద్ధాంతాలే నిజమైన సమతాధర్మమని వివరించారు. పాశ్చాత్య దేశాల్లో ప్లాటోను హేతువాద పితామహుడిగా భావిస్తే, మన దేశంలో అతనికంటే ముందే హేతువాదాన్ని ప్రచారం చేసినవారు ఉన్నారని గుర్తు చేశారు.ఆధునిక యుగంలో కుల వ్యవస్థ అనే విషవృక్షాన్ని ఎదుర్కొంటూ, ఇంగ్లీషు విద్య ద్వారా సమాజంలో చైతన్యం తీసుకువచ్చిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బ్రిటిష్ పాలనలో వచ్చిన గులామగిరి కంటే, వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సామాజిక అసమానతలే పెద్ద సమస్యగా పూలే గుర్తించారని, వాటి నిర్మూలన కోసం ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్‌కే అబిదా, దాసు, వీరన్న, రాములు, ఉపేందర్, వెంకటేశ్వర్లు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ బజార్‌లో ప్రధానం వేడుక

### ఎమ్మెల్యే పాయం హాజరు

**బూర్గంపాడు మండలం:** బూర్గంపాడు మండలం యాదవ బజార్‌లో చీర్ల సత్యనారాయణ - భద్రమ్మ దంపతుల కుమార్తె ప్రధానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, వధువుకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వధువుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,.కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి దాహం తీర్చేందుకు సోంపల్లి గ్రామ పంచాయతీ వద్ద చలివేంద్రం ప్రారంభం



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండలం,సోంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మండుతున్న ఎండలు మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని గ్రామ పాలక మండలి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు. వేసవికాలంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు, కార్మికులు తీవ్ర దాహంతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన గ్రామపంచాయతీ, ముందస్తుగా చర్యలు తీసుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా మధ్యాహ్న వేళల్లో పని చేసే కూలీలు, ఆటో డ్రైవర్లు, రహదారులపై ప్రయాణించే వారు ఈ చలివేంద్రం ద్వారా చల్లని తాగునీరు పొందగలుగుతారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తాగునీటి వంటి మౌలిక అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు ఎక్కువగా ఎదురయ్యే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో అవసరమైన చోట్ల మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించినట్లు వెల్లడించారు.చలివేంద్రంలో శుద్ధి చేసిన తాగునీరు, గ్లాసులు, నీటి నిల్వ కోసం ట్యాంకులు వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు. రోజూ శుభ్రత పాటిస్తూ, నీటి నాణ్యతను కాపాడేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించినట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. గ్రామంలోని యువత, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి చలివేంద్రం నిర్వహణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా ఈ సదుపాయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకొని, శుభ్రతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ చలివేంద్రం ద్వారా గ్రామంలో వేసవి తీవ్రత కొంతవరకు తగ్గి ప్రజలకు ఉపశమనం కలగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సింగరేణి కార్పొరేట్ ఎస్ అండ్ పిసి విభాగంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఇటీవల మరణించాడు. మృతి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబానికి శనివారం ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో రూ.41500 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్లుడి. నారాయణ రెడ్డి, కె.రాజనర్సు, జమేదారులు, ఏఐటియూసి, ఐఎన్టీయూసీ యూనియన్ల ఫిట్ సెక్రటరీలు, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

**బూర్గంపహాడ్ మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పాల్వంచ మండలం దంతెలబోర గ్రామానికి చెందిన నూనె వినయ్ కుమార్ (25) కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు.లభించిన వివరాల ప్రకారం, వినయ్ కుమార్ రాత్రి సమయంలో పురుగుల మందు సేవించి, బూర్గంపాడు మండలం రామాపురం క్రాస్ రోడ్ వద్ద కుప్పకూలి మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది.మృతుడి తల్లి నూనె వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై ఎస్ఐ నాగ బిక్షం విచారణ చేపట్టారు.స్థానికులు, బంధువులు యువకుడి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## గౌతాపురంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

### పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్ మహా :** భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలం పరిధిలో గౌతాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుల ఆనందంలో భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా తల్లాపురెడ్డి నాగేశ్వరి, నీరుడు రమణకు కేటాయించిన ఇళ్లలో గృహప్రవేశం నిర్వహించగా, ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కలగడం గొప్ప విషయమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయిలో మరింత వేగంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, హౌసింగ్ ఏఈతో పాటు మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేపలగడ్డ ప్రీమియర్ లీగ్ సీజన్-3 ఘన ముగింపు




### విజేతలకు బహుమతుల ప్రదానం

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండలం వేపలగడ్డ వేదికగా కొమరంభీమ్ యువసేన ఆధ్వర్యంలో వారంరోజుల పాటు నిర్వహించిన వేపలగడ్డ ప్రీమియర్ లీగ్ సీజన్3 క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా విజేత జట్లకు ఆదివాసీ ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు బహుమతులు ప్రదానం చేశారు.టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా అంజనాపురానికి చెందిన ఆంజనేయ లెవెన్ జట్టు విజేతగా నిలిచి రూ.21,000 నగదు బహుమతిని స్థానిక సర్పంచ్ శ్రీమతి బొల్లి నిరోషా చేతుల మీదుగా అందుకుంది. రెండో బహుమతిగా వేపలగడ్డకు చెందిన రోకో లెవెన్ జట్టు రూ.11,000 నగదు బహుమతిని పాయం వెంకటేశ్వర్లు పుష్పావతి, అఖిల్ గార్ల ద్వారా అందుకుంది. మూడో బహుమతిగా మోరంపల్లి బంజర ప్రాంతానికి చెందిన మహీ లెవెన్ జట్టు రూ.6,000 నగదు బహుమతిని మెండి కిషోర్ ప్రదానం చేశారు. అలాగే గెలుపొందిన మూడు జట్లకు బట్టా మల్లయ్య చారిటబుల్ సొసైటీ సహకారంతో విజయ ట్రోఫీలను బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఆదివాసీ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్యల పరిష్కారానికి సింగరేణి సహకారం అవసరం

### కొత్తగూడెం మేయర్ మూడు గణేష్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి సింగరేణి సహాయ సహకారాలు అందించాలని కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన సింగరేణి ప్రధాన కార్యాలయంలోని సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ జీవి.కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా మేయర్ జిఎంని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘమైన ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమణమూర్తి, వంగా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మహత్మ జ్యోతిరావు పూలేకి ఘన నివాళి

**చర్ల మహా :** మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విద్యావేత గొప్ప భారత సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరియు కుల వెతిరేకత పోరాట యోధుడు పూలే 1827 ఏప్రేల్ 11 న మహారాష్ట్ర లో జన్మించారు వారి జీవితంలో అంటరానితనం మరియు అనేక సార్లు కుల వివక్షతో అవమానించబడ్డారు దీనికి ముఖ్య కారణం చదువు లేకపోవడమే అని పాఠశాలలు ఏర్పాటు చేసారు వితంతువులకు గృహాలను ఏర్పాటు చేసారు ఆయన భార్య సావిత్రి పూలే తో విద్య నేర్పించారు ఆమె మొదటి మహిళా ఉపాధ్యాయురాలు వీరిద్దరి చేవలు మరవలేమని తెలియజేసారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు SD అజీజ్ తడికల బుల్లేబ్బాయి బిసి సెల్ అధ్యక్షుడు గోరింట్ల వెంకటేశ్వరావు యూత్ అధ్యక్షుడు అంబోజి సతీష్ ఆలం బ్రహ్మానాయుడు యన్నమూరి సృజన కుమార్ వార్డు మెంబర్ కట్టం కన్నారావు అంకాల శ్రీనివాసరావు అలవాల కృష్ణ కనుకు వీరభద్రం గాధంశెట్టి కిశోర్ కుక్కడపు సాయి పాల్గొన్నారు

## నియోజకవర్గంలో పాయం జోరు..

- కాంగ్రెస్ దిశగా భారీ వలసలు..
- మణుగూరులో 20 కుటుంబాల చేరిక
- ఎమ్మెల్యే పాయంకు బలమైన కాల్ గుమస్తాల మద్దతు..



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేపడుతున్న అభివృద్ధి చర్యలతో ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మణుగూరు క్యాంప్ కార్యాలయంలో మణుగూరు కాలరీస్ కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘంకు చెందిన 20 మంది సభ్యులు తమ కుటుంబాలతో సహా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇది కేవలం 20 మంది చేరిక కాదు, 20 కుటుంబాల నమ్మకం. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని పరిష్కరించే ప్రభుత్వానికి దక్కిన గుర్తింపు అన్నారు.

